మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

5.4.2026
ఆదివారం Sunday
సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 345
పేజీలు : 8
Pages : 8
వెల : 2
Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## గుజరాత్‌పై రాయల్స్ ఉత్కంఠ విజయం







## క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ వశం

పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి

క్యాతన్‌పల్లి చైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక

రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్





రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు.



## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్

### రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు

6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్‌రెడ్డి



**జనతా న్యూస్, హైదరాబాద్ :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ

మిగతా 2 లో



## సింగరేణి కార్మికులకు శుభవార్త

సహజ మరణానికి కూడా పది లక్షల బీమా

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

### సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు

### కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ




జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

బావిలోకి దూసుకెళ్లిన కారు


ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి



.. వివరాలు 4లో

## భారీ ఉగ్ర కుట్ర భగ్నం

కుట్రదారులు నలుగురి అరెస్ట్ చేసిన పోలీసులు



.. వివరాలు 4లో



# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి

తాళాలు పగులగొట్టి చొచ్చుకు పోయిన కాంగ్రెస్ శ్రేణులు

ఫర్నీచర్ ధ్వంసం.. సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు

కేసీఆర్ అందుబాటులో ఉండాలని లేకుంటే ఫాంహౌస్ ముట్టడిస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి హెచ్చరిక

ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు

సీఎం రేవంత్ ఫొటో తొలగింపు

పోలీస్ స్టేషన్కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు

ఇది ప్రజాస్వామ్యంపై దాడి: హరీష్ రావు

మాజీ సీఎం, ప్రతిపక్షనేత, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కార్యాలయాన్ని ముట్టడించి, కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గం ప్రజలకు అందు బాటులోకి రావాలని కాంగ్రెస్ శ్రేణులు డి మాండ్ చేశారు. శనివారం ఉదయం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున కేసీఆర్ క్యాంపు కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకు న్నారు. గంటలకు డీసీసీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

వివరాలు 2 లో..

## ఇది ప్రజాస్వామ్యంపై దాడి

రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం

తీవ్రంగా ఖండించిన హరీష్ రావు



# గడవు ముగుస్తోంది...

### ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్‌కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు.





# సింగరేణి కార్మికులకు శుభవార్త

## సహజ మరణానికి కూడా పదిలక్షల బీమా

**హైదరాబాద్,ఏప్రిల్4 :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4 :** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

# గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

## స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి

**పెద్దపల్లి,ఏప్రిల్4 :** గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

## ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**హైదరాబాద్,ఏప్రిల్4 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ

ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ



పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ. 225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి

## తాళాలు పగులగొట్టి చొచ్చుకుపోయిన కాంగ్రెస్ శ్రేణులు

## ఫర్నీచర్ ధ్వంసం.. సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు

## కేసీఆర్ అందుబాటులో ఉండాలని లేకుంటే ఫాంహౌస్ ముట్టడిస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి హెచ్చరిక

## ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు

## సీఎం రేవంత్ ఫొటో తొలగింపు

## పోలీస్ స్టేషన్కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు



**గజ్వేల్ :** మాజీ సీఎం, ప్రతిపక్షనేత, బీఆర్ఎస్ అధ్య క్షుడు కె.చం ద్రశేఖర్ రావు (కేసీఆర్) కార్యాలయాన్ని ముట్టడించి, కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేయ డంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గం ప్రజలకు అందు బాటు లోకి రావాలని కాంగ్రెస్ శ్రేణులు డి మాండ్ చేశారు. శనివారం ఉదయం గజ్వేల్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున కేసీఆర్ క్యాంపు కార్యా, లయం వద్దకు ర్యాలీగా చేరుకు న్నారు. గంటలకు డీసీసీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అప్పటికే బందో బస్తులో ఉన్న పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వా దం చోటు చేసుకుంది. ఒక దశలో పోలీసులు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగిం ది. అనంతరం కేసీఆర్ క్యాంప్ ఆఫీసులోకి వారు చొచ్చుకుపోయారు. ఈ దాడిలో కేసీఆర్ క్యాంప్ కార్యాలయం కిటికీ అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసమైంది. అనంతరం క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బిగించి బీఆర్ఎస్ కి, కేసిఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కేసీఆర్ ఇప్పటికే రూ. కోటీ20లక్షల వేతనం, ఇతర అలవెన్సులు పొందినట్లు ఆరోపించారు. గజ్వేల్ ప్రజల సొమ్మును అప్పనంగా తీసుకుంటున్న ఆయనను వెంటనే ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉండని కేసీఆర్ ఒక్క క్షణం కూ డా ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేసీఆర్ అందుబాటులో ఉ ండకపోవడంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ నిలిచినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఆయన స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫామ్ హౌజ్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇక్కడి సమస్యల పరిష్కారంలో కేసీఆర్ ఘోరంగా విఫలమ య్యారనీ, గజ్వేల్ ప్రజలు, ముం పు బాధితులను నట్టేట ముంచారనీ ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిర్వాసిత గ్రామాల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజలను ఆయన గాలికి వదిలేసినా సీఎం రేవంత్ రెడ్డి నియోజ కవర్గ అభివృద్ధి కోసం అడిగినన్ని నిధులు అందిస్తున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలను నమ్మించిగొంతు కోసిన కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని ఇప్పటికే గవర్నర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు చేరుతుండడంతో జీర్ణించుకోలేక బీఆర్ఎస్ శ్రేణులు అడ్డు తగులుతున్నట్లు వివరించారు. ఆందోళన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెద్ది రెడ్డి అశోక్ రెడ్డి, వెంకటేష్, జిల్లా మైనార్టీ సెల్ నేత సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, నేతలు నాయిని సత్యలక్ష్మి యాదగిరి, నక్క సంతోష రాములు గౌడ్, నరసింహారెడ్డి, వి ష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, అజ్జర్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాస్వామ్యంపై దాడి

## రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం

## తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్4 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనం

## మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ కార్యాల యంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవం పై దాడి చేసినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌర వాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాల యంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ వశం

## పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి

## క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక

## రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్





**హైదరాబాద్,ఏప్రిల్4 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా గెలుపొందారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కేటీఆర్

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు‘ అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

## కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు

## బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు



**వరంగల్,ఏప్రిల్4 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు– 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు

పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

## అందుకే తనపై సిఐడి విచారణ

## హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4 :** ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ’నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా’ అని అన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

## చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం

## ఎన్నిక సందర్భంగా జోగురామన్న హౌస్ అరెస్ట్

**నిర్మల్,ఏప్రిల్4 :** ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

## వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు

## ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం

పెద్దపల్లి,ఏప్రిల్4 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ఎ÷–లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి ‘పోలీస్ మామల స్క్వాడ్‘ పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. ‘అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?‘ అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ‘నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం‘ అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. ‘ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి‘ అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

## బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్

## అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్,ఏప్రిల్4 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయి–ల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

## ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి

**వరంగల్,ఏప్రిల్4 :** మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

## డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**సిద్దిపేట,ఏప్రిల్4 :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ’ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు’పై జరిగే రాష్ట్రస్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సభ పోస్టర్‌ను సిద్దిపేట జిల్లా రాయపోల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కాల్పులు జరిపిన ఏప్రిల్ 6వ తేదీన గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని పేర్కొన్నారు. సోమవారం నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ సభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# గడవు ముగుస్తోంది...

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

## కుట్రదారులు నలుగురి అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ :** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు.

పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ఎ÷-లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ÷-లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# అమిత్ షా పర్యటనలో ఘర్షణ

## సీరియస్‌గా తీసుకున్న ఈసీ

## డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్దార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

# ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

**ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

## సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు

## కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**తిరువనంతపురం :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# సీబీఎస్‌ఈ త్రిభాషా విధానంపై ఆగ్రహం

## ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది

## తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం



**చెన్నై:** 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. ÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

## బావిలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

**ముంబై :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపించింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగడంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## నేలకోట కొండ ప్రాంతంలో పులి సంచారం

**పోలవరం :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని నేలకోట కొండ ప్రాంతంలో పెద్దపులి సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గత నాలుగు రోజులుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తుండటంతో అటవీ ప్రాంత ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. మరోవైపు అటవీ అధికారులు పులిని పట్టుకునేందుకు అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నేలకోట కొండపై సంచరిస్తున్న పులి అకస్మాత్తుగా స్థానికుల కంటపడింది. సాధారణంగా మనుషులు కనిపిస్తే దాడి చేసే పులి, ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఎదురుగా మనుషులు ఉన్నప్పటికీ, వారిపై దాడి చేయకుండా నెమ్మదిగా వెనక్కి వెళ్లిపోయింది. ఈ విషయం స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు రంగంలోకి దిగారు. పులి అడుగుజాడలను బట్టి దాని కదలికలను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు కీలక సూచనలు చేశారు.

# గుజరాత్‌పై రాయల్స్ ఉత్కంఠ విజయం

## జురెల్, బిష్ణోయ్ విజృంభణ

అహ్మదాబాద్: ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరు అభిమానులకు పసందైన విందు అందించింది. ఆఖరి బంతి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో గుజరాత్‌పై రాజస్థాన్‌దే పైచేయి అయ్యింది. రాయల్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదన కోసం ఆఖరి ఓవర్‌లో విజయానికి 11 పరుగులు అవసరమైన దశలో గుజరాత్ నాలుగు పరుగులు చేసి వికెట్ కోల్పోయి ఓటమి వైపు నిలిచింది. తుషార్ దేశ్‌పాండే సమయోచిత బౌలింగ్‌తో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్ సాయి సుదర్శన్(44 బంతుల్లో 73, 9ఫోర్లు, 3సిక్స్‌లు) బాధ్యాతాయుత అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, సహచరుల నుంచి సహకారం కరువైంది. బట్లర్(26), కెప్టెన్ రషీద్‌ఖాన్(24), రబాడ(23 నాటౌట్) పోరాడినా ఆఖరి మెట్టుపై గుజరాత్ బోల్తా కొట్టింది.

భారీ లక్ష్యఛేదనలో గుజరాత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. గిల్ గైర్హాజరీలో అరంగేట్రం ప్లేయర్ కుమార్ కుశాగ్ర(18)తో కలిసి సుదర్శన్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. రాయల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ సుదర్శన్ 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో విజృంభించాడు. అయితే మిడిలార్డర్‌లో ఫిలిప్స్(3), సుందర్(4), తెవాటియా(12), షారుఖ్‌ఖాన్(11) స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ రవి బిష్ణోయ్(4/41) నాలుగు కీలక వికెట్లు తీసి గుజరాత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. అంతకుముందు ధృవ్ జురెల్(42 బంతుల్లో 75, 5ఫోర్లు, 5సిక్స్‌లు), జైస్వాల్(55) అర్ధసెంచరీలతో రాజస్థాన్ 20 ఓవర్లలో 210/6 స్కోరు చేసింది. జురెల్ తన



ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరిస్తూ జట్టు భారీ స్కోరుకు కారణవ-ుయ్యాడు. రబాడ(2/42) ఆకట్టుకున్నాడు.


### సంక్షిప్త స్కోర్లు

రాజస్థాన్: 20 ఓవర్లలో 210/6(జురెల్ 75, జైస్వాల్ 55, రబాడ 2/42, అశోక్ 1/37), గుజరాత్: 20 ఓవర్లలో 204/8(సుదర్శన్ 73, బట్లర్ 26, బిష్ణోయ్ 4/41, దేశ్‌పాండే 1/24)



## సంజు శాంసన్‌కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో



పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు తన తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. ఆదివారం జరగబోయే ఈ కీలక పోరులోనైనా సంజు శాంసన్ ఫామ్‌లోకి వచ్చి జట్టుకు తొలి విజయాన్ని అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

### ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై



సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఘనవిజయం

### 6 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు

### వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం


ఢిల్లీ జట్టును సమీర్ రిజ్వీ మరోసారి ఆదుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 70 పరుగులు చేసి అజయంగా నిలిచి జట్టును గెలిపించిన రిజ్వీ.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 90 (7 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు చేసి జట్టుకు రెండో విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఢిల్లీకి 163 పరుగుల టార్గెట్‌ను సెట్ చేసింది. 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఫినిష్ చేసింది ఢిల్లీ. ఛేజింగ్‌లో ఢిల్లీకి మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (1), నితీష్ రానా (0) తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. దీంతో రిజ్వీ, నిస్సంకా 44 (6 ఫోర్లు, 1 సిక్స్) స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే బాధ్యతను తమపై వేసుకున్నారు. వీరిద్దరు కలిసి 67 పరుగుల పార్ట్‌నర్షిప్ నెలకొల్పారు. నిస్సంకా ఔట్ అయిన తర్వాత.. రిజ్వీ మరింత దూకుడుగా ఆడాడు. దీంతో ఓడిపోతుందా అనే సందేహం నుంచి ఈజీగా చేజింగ్ చేసే దిశకు రిజ్వీ మ్యాచ్‌ను మలుపుతిప్పేశాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ 51 (3 ఫోర్లు, 2 సిక్సులు), రోహిత్ శర్మ 35 (5 ఫోర్లు, 1 సిక్సు) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. యువ పేసర్ ముఖేష్ కుమార్ ఆరంభంలోనే ర్యాన్ రిక్కల్టన్ (9), తిలక్ వర్మ (0) వికెట్లను పడగొట్టాడు. ఆ తర్వాత రోహిత్ శర్మతో కలిసి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే ప్రయత్నం చేశారు. కానీ అక్షర్ పటేల్ వీరిద్దరి పార్ట్‌నర్షిప్‌కు బ్రేక్ వేశాడు. రోహిత్‌ను 10వ ఓవర్‌లో పెవీలియన్‌కు పంపాడు. ఈ పిచ్ పై పటిష్టమైన ముంబై ఇండియన్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బౌలర్లు మొదట్నుంచీ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముంబై ఇండియన్స్ బ్యాటర్లు భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు. ముంబై ఇండియన్స్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ సాధించాడు. సూర్య 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లు వచ్చాయి. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఢిల్లీ జట్టు ఐదుగురు బౌలర్లు వికెట్లు తీశారు. 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో మరో ఓపెనర్ రోహిత్ శర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడూతు చెత్త బంతులను బౌండరీలకు తరలించారు. వీరిద్దరి మధ్య 53 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. రోహిత్ శర్మ 26 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేశాక అక్షర్ పటేల్ బౌలింగ్ లో ఔటయ్యాడు. మరోవైపు సూర్యకుమార్ 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లుంగి ఎంగిడి బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు. చివర్లో నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు చేశాడు. నమన్ ధీర్ సైతం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయాడు. మరోవైపు ఆల్ రౌండర్ మిచెల్ సాంట్నర్ 13 బంతుల్లో 18 పరుగులు చేయగా, కార్బిన్ బాష్ 4 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. లేకపోతే ముంబై 150 మార్క్ చేరడం కూడా కష్టమయ్యేదే. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేష్ కుమార్ 3 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లు లుంగీ ఎన్గిడి, అక్షర్ పటేల్, విపరాజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ పడగొట్టారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్టార్ బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ ముంబై భారీ స్కోరు చేయలేకపోయింది. అనంతరం సూర్యకుమార్ కూడా ఔట్ అవ్వడంతో జట్టు పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. ఆఖర్లో నమన్ ధిర్ 28 (2 ఫోర్లు, 1 సిక్స్), సాంట్నర్ (18లి) పరుగులు చేయడంతో జట్టు స్కోర్ 162కి చేరుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ 2 వికెట్ల పడగొట్టగా.. అక్షర్ పటేల్, నటరాజన్, విప్రాజ్ నిగమ్, ఎంగిడి చోరో వికెట్ తీసుకున్నారు. 163 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్(1) మరోసారి నిరాశపర్చగా.. నితీష్ రాణా(0) రనౌటయ్యాడు. 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును పాతుమ్ నిస్సంకతో కలిసి సమీర్ రిజ్వీ ఆదుకున్నాడు. స్లోగా ఉన్న వికెట్‌పై ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత ఎదురుదాడికి దిగింది. ముఖ్యంగా సమీర్ రిజ్వీ భారీ సిక్సర్లతో ముంబై బ్యాటర్లపై విరుచుకుపడ్డాడు. పాతుమ్ నిస్సంక ఔటైనా.. డేవిడ్ మిల్లర్ సాయంతో సెంచరీ దిశగా సాగాడు. తనదైన విధ్వంసంతో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. విజయం ముంగిట బోష్ బౌలింగ్‌లో రిజ్వీ ఔటైనా.. స్టబ్స్‌తో కలిసి మిల్లర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



# రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

## ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.





## 'పెద్ది' వాయిదా పుకార్లకు చెక్.. రిలీజ్ డేట్‌పై ఫుల్ క్లారిటీ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతోందంటూ వచ్చిన ప్రచారానికి రామ్ చరణ్ స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. అనుకున్న తేదీకే, అంటే ఏప్రిల్ 30నే 'పెద్ది' థియేటర్లలోకి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల 'రాకాస' సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి ఇంకా 20 రోజుల షూటింగ్, ఒక ఐటెం సాంగ్ చిత్రీకరణ మిగిలి ఉండటంతో సినిమా వాయిదా పడుతుందని ఫిలింనగర్‌లో జోరుగా ప్రచారం జరిగింది. దీనికి తోడు హనుమాన్ జయంతి సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో రిలీజ్ డేట్ లేకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే, ఈ పుకార్లలో వాస్తవం లేదని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా ప్యాచ్ వర్క్ పూర్తి చేస్తున్నామని, కేవలం వారం రోజుల్లోనే ఐటెం సాంగ్‌తో సహా మిగిలిన చిత్రీకరణను ముగించి, పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసే పనిలో నిమగ్నమయ్యామని మేకర్స్ తెలిపారు. విడుదలపై వస్తున్న ఊహాగానాలను డిస్ట్రిబ్యూటర్ వర్గాలు కూడా ఖండిస్తున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు ఇప్పటికే ప్రమోషన్లు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల 8వ తేదీ నుంచే 'పెద్ది' ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలుకానున్నాయి. దీంతో ఏప్రిల్ 30న సినిమా రావడం దాదాపు ఖాయమైనట్లేనని స్పష్టమవుతోంది. శ్రీరామనవమికి విడుదలైన 'పహిల్వాన్' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న పూర్తిస్థాయి గ్రామీణ క్రీడా నేపథ్య చిత్రం కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ 'అచ్చయ్యమ్మ'గా కథానాయిక పాత్ర పోషిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ 'గౌర్నాయుడు'గా, జగపతి బాబు 'అప్పలసూరి'గా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నాయి.



## డెకాయిట్ ట్రైలర్ విడుదల

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.



## అవార్డు వేడుకలో ప్రజెంటర్‌గా రష్మిక మందన్న

ప్రముఖ సినీ నటి రష్మిక మందన్న టోక్యోలో జరగనున్న క్రంచీరోల్ యానిమే అవార్డు-2026 ప్రదానోత్సవంలో పాల్గొనున్నారు. జపనీస్ యానిమేషన్‌కు సంబంధించిన పేరుగాంచిన ఈ వార్షిక వేడుకకు ఆమె ప్రజెంటర్‌గా ఖరారయ్యారు. రష్మిక ప్రజెంటర్‌గా హాజరు కావడం ఇది రెండోసారి. మొదటిసారి 2024లో హాజరయ్యారు. భారత్ నుంచి ఈ అవార్డుల వేడుకకు వెళ్లిన మొదటి సినిమా సెలబ్రిటీగా నిలిచారు. క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలోని గ్రాండ్ ప్రిన్స్ హోటల్ షిన్ టకనావాలో జరగనుంది. ఈ వేడుక కోసం వివిధ దేశాలకు చెందిన తారలతో కూడిన ప్రజెంటర్ల జాబితాను రూపొందించారు. జపనీస్ నటి అసుకా సైటో, మెక్సికన్ గాయని మరియు నటి డానా, ప్రఖ్యాత కాస్‌ప్లేయర్ ఎనాకో, ఆస్ట్రేలియన్ గాయని మరియు గేయరచయిత్రి హన్నా బాంగ్, నటి కసుమి అరిమురా, నటి నానాసే నిషినో, హాలీవుడ్ నటుడు విన్‌స్టన్ డ్యూక్‌లతో కూడిన మొదటి విడత ప్రజెంటర్ల జాబితా బృందంలో రష్మిక మందన్న కూడా చేరారు. జపాన్ యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, వాటిలో సత్తా చాటిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు క్రంచీరోల్ యానిమే అవార్డులు ఇస్తారు. ప్రజెంటర్లుగా వీరంతా వేదికపై విజేతల వివరాలను ప్రకటించి, వారికి అవార్డులను అందజేస్తారు.

# బ్రహ్మోత్సవాల్లో ఆబాల గోపాలాన్ని ఆలరించిన ఆఖరి ఘట్టం





**రథోత్సవంతో పులకరించిన భక్తజన సమూహం.**

**"గోవింద" నామస్మరణ "లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా" తో మారుమోగిన జాతర ప్రాంగణం.**

**శ్రీ లక్ష్మీనరసింహుల దివ్య దర్శనంతో భక్తి తన్మయత్వంలో తరించిన మండల ప్రజలు.**

**కోనేటిలో స్నానాలు ఆచరించిన పెద్దలు పిల్లలు.**

**దీటిలు, కోడి పుంజులు, మేకపోతుల మొక్కుల చెల్లింపులు.**

**లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకున్న మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్య ఘట్టమైన రథోత్సవం ఆబాల గోపాలన్ని ఆలరించింది. గోవింద నామస్మరణతో , లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ జాతర ప్రాంగణం మారు మోగింది. పూజారులు శనివారం ఉదయం ( తెల్లవారుజామున) నాలుగు గంటల సమయంలో , స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గుట్టపై నుంచి ఘనంగా తీసుకువచ్చి , రథం పై ప్రతిష్టించారు. శ్రీ లక్ష్మీనరసింహుల దివ్య దర్శనంతో మండల ప్రజలు భక్తి తన్మయత్వంలో తరించారు. అనంతరం గుట్ట చుట్టూ రథోత్సవం భక్తి పారవశ్యంతో కొనసాగింది. భక్తులు కోనేటిలో స్నానం ఆచరించి , దీటిలు వెలిగించి, కోళ్లు, మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. రథం గిరి ప్రదక్షణ ఉదయం 7 గంటలకు పూర్తయి, రథాన్ని గుట్టపై ఉన్న ఆలయానికి ఎదురుగా పెట్టడంతో, భక్తులు వరుస క్రమంలో స్వామి అమ్మవారి ఉత్సాహమూర్తులను దర్శించుకొని, గుట్ట పైకి వెళ్లి గుల్లో దేవున్ని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మానకొండూరు శాసనసభ్యులు మరియు టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ తో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్ శాలువాతో సన్మానించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు ఇచ్చి, వేద ఆశీర్వచనం చేశారు. అలాగే మానకొండూరు మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ప్రభుత్వ విప్పు ఆరెపల్లి మోహన్, బెజ్జంకి మాజీ ఎంపీపీ మరియు మాజీ కేడీసీసీ డైరెక్టర్ చింతలపెల్లి రవీందర్ రెడ్డి తో కలిసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మరో పక్క తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు తన అనుచర గణంతో స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.











## వికలాంగుల పాఠశాలకు... మానవత్వంతో సాయం చేయండి

**-సీఎంను సందర్శించాలని కోరుతా**

**-ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి**






తిమ్మాపూర్, జనతా న్యూస్ : మానసిక వికలాంగులైన ప్రత్యేక విద్యార్థుల పాఠశాలకు మానవత్వంతో ప్రతీ ఒక్కరూ సాయం చేయాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి కోరారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న మేథో వికలాంగుల ప్రత్యేక పాఠశాల(మానసిక వికలాంగుల) 36వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులు, ఫిజియో థెరఫీ, స్పీచ్ థెరఫీ గదులను, వొకేషనల్ గదులను, తయారీ వస్తువులను ఆయన పరిశీలించి మానసిక విద్యార్థులతో మాట్లాడి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యులోపంతో పుట్టిన పిల్లలను మనిషిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని, సిబ్బందిని ఆయన అభినందిస్తూ, ఇలాంటి పాఠశాలకు ప్రతీ ఒక్కరూ తమవంతు సాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఏమీ తెలియని పిల్లలని సమాజం బాధ్యతగా ఆదుకోవాలని కోరారు. ఇలాంటి సంస్థలు దేవాలయాలని ఆయన అభివర్ణించారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే, ట్రస్టు చైర్మన్ చాడ వెంకటరెడ్డి ప్రతినిత్యం ఆలోచిస్తున్నారని కొనియాడారు. తప్పకుండా తనవంతు సహాకారం అందిస్తూనే, రాబోవు రోజుల్లో సీఎంను సందర్శించాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులైన విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అతిథులను ట్రస్టు సభ్యులు సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ సుమతి, కరీనంగర్ ఆర్డీవో మహేశ్వర్, ట్రస్టు ఫౌండర్ బి.వెంకటయ్య, ఇండస్ట్రీస్ జీఎం సాలమన్ రాజు, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు సదానంద గౌడ్, ట్రస్టు మెంబర్ గాజుల భగవాన్, జాప వెంకటరమణారెడ్డి, అశోక్ ముఖర్జీ, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సతీష్, ఏవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించటం జరిగింది. ఈనెల ఐదున జరిగే బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు జిల్లా కేంద్రంలో జరిగే సభకు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, బిజెపి మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, అంబేద్కర్ సంఘం, దళిత సంఘంల నాయకులు మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్, కన్నం లక్ష్మణ్, మేడి అంజయ్య గూడ కమలాకర్, బూడిద వినోద్ కుమార్, దామెర సత్యం, సదానందం, రవీందర్, లింగం కుమార్, కర్ర మణికంఠ, వారణాసి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఆర్టీసీ స్థలాన్ని పరిశీలించిన ఆర్ఎం, సిఈ



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న బస్టాండ్ ఆవరణలోని మహనీయుల విగ్రహాల ముసుగులను, ఆర్టిసి స్థలాన్ని సిఈ కవిత, కరీంనగర్ ఆర్ఎం రాజు, సీఐ రవీందర్ శనివారం పరిశీలించారు. ఆర్టీసీకి కేటాయించిన స్థలం వివరాలు తెలుసుకొని, ప్రస్తుతం ఉన్న స్థలాన్ని చూశారు. ఆర్టీసీ స్థలంలో అనుమతి లేకుండా మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయడంపై గత కొంతకాలంగా నెలకొన్న వివాదం ఇప్పటికీ కొనసాగుతుంది. ఇటీవల జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో పరిశీలించారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, 14న అంబేద్కర్ జయంతి ఉన్న సందర్భంగా ఆర్టీసీ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నారు.

## అధికారం శాశ్వతం కాదు

**కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ హెచ్చరిక**

హుస్నాబాద్, జనత న్యూస్: గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం అనుచితమని తెలిపారు.గజ్వేల్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగితే కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగడం సరికాదని పేర్కొన్నారు.దాడి చేసిన వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు, మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. అన్వర్ పాషా,నాయకులు సూరంపల్లి పరశురాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, గోపగోని అరవింద్ గౌడ్, బొజ్జ హరీష్, కందుకూరి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పనుల్లో భద్రత పరికరాలు తప్పనిసరి.

**అశోక్, ఎన్పీడీసీఎల్ సి ఈ, ఆపరేషన్.**



సిరిసిల్ల. ఏప్రిల్ 4. జనత న్యూస్. విద్యుత్ రంగంలో పనిచేసే వాళ్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ సి . ఈ అశోక్ అన్నారు. శనివారం సిరిసిల్ల సర్కిల్ పరిధిలో నిర్వహించిన రైతు పొలం బాట అవగాహన కార్యక్రమాల్లో అశోక్ పాల్గొన్నారు. విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవల వ్యవస్థ మెరుగుదలపై అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. భద్రతపై అవగాహన కల్పించేందుకు "పెన్ టాక్" కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది హెల్మెట్ హ్యాండ్ గ్లోవ్స్ ఎర్త్ రాడ్ వంటి పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రైతులకు చేరువయ్యేందుకు "పొలం బాట ప్రజా బాట"కార్యక్రమం నిర్వహించారు. ముస్తాబాద్, బోయిన్పల్లి, వేములవాడ ,వీర్నపల్లి మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల రైతుల అవసరాన్ని బట్టి విద్యు త్ వ్యవస్థను సమర్ధవంతంగా సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ఎన్పీడీసీఎల్ కృషి చేస్తుందని సి. ఈ అశోక్ స్పష్టం చేశారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు.

**బొజ్జ చంద్రశేఖర్ ,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి.**



సిరిసిల్ల. ఏప్రిల్ 4. జనత న్యూస్. : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఫెడరేషన్ కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి అండర్ 20 బాలబాలికలకు మరియు మెన్ అండ్ ఉమెన్ లకు 100, 200, 400, 800, 1500, 5ఎ,10ఎ మీటర్లు మరియు త్రోస్ అండ్ జంప్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఈనెల 11 ,12 తేదీలలో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఈ పోటీలకు హాజరయ్యాయే క్రీడాకారులు ఒరిజినల్ పుట్టినరోజు ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డుతో అందజేయాలని బొజ్జ చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు కోరారు.

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం

**కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనం**

**దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజా ఉద్యమాలు తప్పవు**

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్,జనత న్యూస్: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుండా రాజ్యాన్ని నడుపుతున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని విమర్శించారు.గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపై దాడి జరగడం బాధాకరమని పేర్కొన్నారు.ఆంక్షరెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలి హోదాలో ఉన్న నాయకురాలు కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు పాల్పడటం తగదని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్ష సాధింపునకు దిగుతోందని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఉద్యమాలకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## అందరి సమన్వయంతో జాతర విజయవంతం

**ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్.**





జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంలో, ప్రతి ఒక్కరి సహకారం ఉందని ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్ శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. స్వామివారి కళ్యాణం , శకటోత్సవం, రథోత్సవం, మరియు స్వామి అమ్మవార్లు వివిధ వాహనాలపై పురవీధుల్లో ఊరేగింపు మొదలగు ఘట్టాలు విజయవంతం కావడంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సహకారం, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖతోపాటు, చాకలి, మంగలి, సోన్నాయిల మేళం, హరిజన సోదరులు మొదలగు మిత్ర బృందంతో , ఆ లక్ష్మీనరసింహుల ఆశీస్సులతో జాతర విజయవంతమైందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి సహకరించినందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యంగా పోలీస్ లు కల్పించిన భద్రతతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, సీఐ శ్రీను, ఎస్సై సౌజన్యలు , పోలీస్ సిబ్బంది అందించిన సహకారంతో ప్రశాంత వాతావరణంలో జాతర ముఖ్య ఘట్టాలు అత్యంత వైభవంగా ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు.

## బైక్, డీసీఎం వ్యాన్ ఢీ...

**ఒక్కరు మృతి, మరొకరి పరిస్థితి విషమం**

తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ వద్ద రాజీవ్ రహదారి పై బైక్, డీసీఎం వ్యాన్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఎల్ఎండి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం నూస్తులాపూర్ గ్రామపంచాయతీ సమీపంలో రాజీవ్ రహదారిప బైక్ ను డీసీఎం వ్యాన్ వెనుక నుండి ఢీ కొట్టింది. బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నూస్తులాపూర్ గ్రామనికి చెందిన అల్వాల సాయిలు (55) మృతి చెందాడు. మరొకరు అలువాల నరసయ్య పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## కల్లెపెల్లి లో ఘనంగా పెరుమాండ్ల జాతర

జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని కల్లెపెల్లి గ్రామంలో చైత్ర శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని శుక్ర శనివారాలలో ఆంజనేయ స్వామి, పెరుమాండ్ల స్వామి జాతర ఘనంగా జరుపుకున్నట్లు సర్పంచ్ బిగుల్ల మోహన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎడ్లబండ్లు , మేకల బండ్లు, ట్రాక్టర్లు మొదలగు వాహనాలతో గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ చేయించి జాతర సంబరాలను జరుపుకున్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు కల్పించిన సీఐ శ్రీను , ఎస్సై సౌజన్యలను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామి వార్ల తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com